బలివాడ కాంతారావు



# మల్లె పొద

బొంబాయి విక్టోరియా టెర్మినస్ ముందు పబ్లిక్ స్టేషనుంది. ఆ స్టేషనులోని వి. టి. స్టేషను పెట్టుంటే సమూహమైన కొన్ని వందలగంటష్టం మేడలు కనిపిస్తాయ్.

శలవురోజులు తప్పించి మిగతా రోజుల్లో రోజూ రామావతారానికి ఈమేడలు అంద వికారంగానే కనిపించేవి. చాలా పాతబడిన మేడలు వెళ్ళితో చాలా రోజులై సింగారించుకోలేదు. కిటికీలకు యినుప ఊచలై వాలేవు. నిత్యం బరువైన సామాన్లతో లారీలు క్రాఫోర్డు రోడ్డు వాటికునే యీ మేడలు మసూచితో గంటుదేరిన మనుషుల ముఖాల్లా అగుపించేవి.

రామావతారానికి రచయితహృదయం చెప్తావెడారం తక్కువ్వున్న యీ కిటికీల నించి ఒకోసారి గుడ్డలు గాలికి ఆడుతుండేవి. ఆ గుడ్డలరంగు చాటున యేదైనా కవితావస్తువు కనుపిస్తుందేమో నని ఆశతో చూసేవాడు.

ఎలక్ట్రిక్ రైలు అంత పరిశీలనగా చూడానికి ఒప్పుకుంటుందా? దూరాన యెరనుచూసిన పెద్దపులిలా పరుగులెత్తేది.

ఒకనాడు – ఎవ్వరూ చూడనిది – ఏనాడూ ఊహించనిది అందులో ఒక మూడంతస్తులమేడ కిటికీదగ్గర చూసాడు. ఆ కిటికీలన్నీ వంటయింటి కిటికీలవలె వున్నాయ్. ఒకవంటయింటి కిటికీకి ఒక కర్రబల్ల కట్టివుంది. ఆ బల్లపై ఒక గోళెంలో మల్లెమొక్క. గోళెం అక్కడ వించినవరికే–రోడ్డుమీద యెవరి తలో పగు

ఉంది. ఇసుక ఎడారి మధ్యలో మొలిచిన రెల్లుదుబ్బులాగున్న యీ మల్లెమొక్క వేళం అక్కడే వుండాలని కోరుకున్నాడు రామావతారం.

మల్లెమొక్క పెరుగుతూ మనసులో మమకారాన్ని పెంచుకొంది. ఉదయం వెళ్ళేటప్పుడు ఒక సొగసుతో కనిపించి సాయంత్రం వచ్చేటప్పుడు ఇంకో అందంతో పూరించేది. ఆ మల్లె మొక్క మనసులో ఒక సుందరిలా ఆప్యాయంగా మెసలుతుండేది. ఆ పచ్చని మొక్క వెనుక పమిటను సరుకునే- కుందనపు బొమ్మ కనిపిస్తుందేమోనని పరీక్షగా చూసేవాడు. ఒకసారి పూలరవిక కనిపించింది. ఇంకోసారి శ్రావణ మేఘం కప్పుతున్న చుక్కల్లాంటి కళ్ళు — తళుక్కున మెరిసి మేలి ముసుగులో మాయమయ్యాయి. కాలం కానికాలంలో పూల చెట్టులో దాగుండిపోయిన పూవులాంటి యౌవ్వనిమేమో ఆమె! ఆమె ఎవరికంచ దానికి కాలం ఎప్పుడొస్తుందో! ఆమెను కళ్ళారా చూసే అవకాశం తనకెప్పుడు దొరుకుతుందో!

మొక్క తుప్పలా పెరిగి, పొరుగింటి కిటికీవేపు కూడ ప్రాకిపోతోంది. వసంత కాలపు వాసనలన్నీ ఆస్వాదించిన మల్లె పొద, మనోహరమైన పల్లవి కమ్మని సువాసనలను వెదజల్లడానికి మొగ్గలు తొడిగింది. పల్లవి సిగలను సింగారించడానికి, వెన్నెలను మింగిన పూలను గుబాళింపుతో గుత్తులుగా వెదజల్లే రోజులొస్తున్నాయి.

రామావతారం ఇంతవరకూ ఎన్నెన్నో విధాలుగా ఊహిస్తూనే వున్నాడు. ఆ మల్లె పొద నాటిన బంగారు చేతులను తాకే అదృష్టవంతుడెవరో ఆ చేతుల తళుకు, ఆ తళుకు ప్రవహించే సొగసుగులికే ఆరోపించేనాడు మొదట ఆమెను పెంకి అయినట్లు భర్తమూర మాత్రాంపునక్కా తరిమిన పోయినట్లు పూహించాడు. తర్వాత ఆమె భర్త మూడుకొంకర పక్క మొక్కలో ఒక పెరంగి వెనుక దిక్కాలి శత్రువులు రాకుండా కాపలా కాస్తూ వుండి వుంటాడేమో!

రామావతారం యింకా పెళ్ళికాని యువకుడు కాబట్టి ఆమెకు పెళ్ళి అయినట్లు తలచుకోడానికి యిష్టపడలేదు.

ఆ మల్లెనాటిన పిల్లకు, ముత్యాల హారం మెడలో వ్రేలాడుతుందని ధీమాగా అనుకున్నాడు. కలువరేకుల కళ్ళు దీప కాంతుల్లా మెరుస్తుంటాయి. కన్నీరు బొటబొటా జారదు. హృదయం మల్లెలా సున్నితమైనది. గులాబిలు ఆమెబుగ్గల్లో దాగున్నాయి. సంపెంగ ముక్కులో పొదగబడింది. ఆమె వేసుకున్న నన్న రవిక, నగం తడిసిందని ఓనాడు—ఆమె చిటపట చినుకుల్లో పరుగెత్తినా, చెట్టున్న అవిబాపంచులా తడిసి మెరిసిందని ....

రామావతారం ఆమెకు "మల్లియ" అని పేరుకూడా పెట్టాడు. ఆ మల్లియ


With best compliments of :

## THE OSMANIA GENERAL AGENCY

*Manufacturers, Representatives, Stationers and Paper Merchants*

87, E. & F. Rashtrapathi Road,
***SECUNDERABAD.*** (A. P.)

**Phone : 72421**



With best compliments of :

***While you visit capital of Andhra Pradesh stay for your Comfort & Pleasure***

**at**

## Sree Lakshmi Bhavan

***Boarding & Lodging***

Rashtrapathi Road,
***SECUNDERABAD.***

**Grams : "TOURISTHOM"**
**Estd. 1938**

**Phones : 74202, 77685, 75923**

అతని వూహల్లో అపురూప సుందరిగా నాట్య మాడుతూనే రోజుల్లో ఒక్కసారైనా కనపడలేదు. ఆ దగ్గరగా వెళ్ళటం తనకు యిష్టంలేదు. అందమైన వూహలు కావాలన్నప్పుడురావు. అందమైన వూహల్ని నిజము ముసుగుతో కప్పటం బాధే. బీటలుదేరిన భూమిలాంటి జీవితంలో ఇలాంటి అందమైన వూహలు వర్షించి, పైరు చిగురులుపెట్టి పంట రాజిస్తుంది!

'మల్లియ ప్రస్తుతం తన అన్నదగ్గర వుంటోంది. ఆమెకింకా పెళ్ళికాలేదు. ఆమె అందానికి తగిన వరుడు దొరకలేదు. ఒకోసారి తనే ఆ మల్లియ మనసులో సువాసనగా నిల్చిపోతే బాగుణ్ణని పించేది రామావతారానికి! ఆ మల్లెపువ్వులు విరగబడి పూస్తున్నాయ్,

ఒకరోజు ఉదయమే ఆఫీసుకు వెళ్ళిపోతూ కుతూహలంగా ఆ మేడవైపు చూసాడు. ఆ బల్లమీద మల్లెపొదలేదు. ఎవరో కోసిన రంపపు కోతలతో పచ్చదనం ఆర్చుకుని మోడైనట్టి బల్లచెక్క. ఇన్నాళ్ళూ నవ్వుతూ తల ఊపుతూన్న చిన్నపిల్లలా స్వారీచేసి గిలిగింతలు పెట్టేది. ఇప్పుడు ఆ చిన్నపిల్లను ఎవరో బలవంతంగా నేలకు త్రోయగానే చచ్చిపోయిందని దిక్కుచచ్చిందేమో ?

ఆఫీసుకు వెళ్ళినా రామావతారం కాళ్ళొక్కచోట నిలవలేదు. మనసు కుదుట పడలేదు. ఇంకో తలపులేదు. ఇంకో ధ్యాసలేదు. పూలతో మనోహరంగా నిండిపోసిన మల్లెమొక్క! అదివేసిన అంత మనోహరమైన సుందరి! ఇంట్లో మెసలుతూన్న దగ్గరి వాళ్ళెవరో పోయినట్లు హృదయం చివుక్కుమన్నది. ఎన్ని సిగరెట్లు కాల్చినా మనశ్శాంతి లేదు. తిండి గొంతుక దిగలేదు.

సాయంత్రం మట్‌దీజ్ స్టేషనులో దిగిపోయాడు. గబగబ ఆ మేడ దగ్గరకు ఇటు పేవ్‌మెంటుమీద నిల్చొని క్రిందకు చూసాడు. మల్లెపొద అగపడలేదు. హమ్మయ్యా! బహుశః ఆ పొదలో పూసిన పూలను పొరుగు యింటివారు కిటికీనించి తీసివేస్తున్నారని ఇంట్లోనే పెట్టుకున్నారేమో ?

ఓ క్షణం ఆగినా ఆ కిటికీ తలుపులు తెరవబడలేదు. ఏ ముఖమైనా కనిపిస్తుం దేమోనని యెదురు చూసాడు. కల్లోలం యేమి జరగలేదన్న తృప్తితో నాలుగడుగులు ముందుకు వేయగానే, చిన్న చప్పుడు వినిపించింది. ఎవరో పలుకరిస్తున్నట్లు — ఆ క్షణంలో 'అమ్మో' అని అరుస్తున్నట్లు అనిపించింది. చూసే సరికి లారీ క్రింద—లారీ ఆగకుండానే వెళిపోయింది, అదే—అదిగో — ఆ మల్లెపొదే, నల్లని తారురోడ్డుమీద ఆ పచ్చని శరీరాన్ని లారీలన్నీ మట్టి మట్టి నలుపుచేసి నలిపివేసాయ్. రామావతారం చూస్తుండగానే ఒకటికాదు—లెఖ్ఖలేనన్ని లారీలు—సంకోచం లేకుండా మట్టుకుంటూ పరుగు తీస్తున్నాయ్.

ఇటూ అటూ వెర్రి నిట్టూర్పులతో చూసాడు. ఘోరం ఎలా జరిగిందో తెలుసుకుందామని యింటికి పోలేదు. ఆ మేడ మెట్లలో ఒక ముసలమ్మ కూర్చొనివుంది. విచారంగావుంది. ఎవరి కోసమో బెంగపెట్టుకున్నట్లుంది. ఆమె దగ్గరగా వెళ్ళాడు. ఆమె అతను వచ్చినట్లు గమనించనేలేదు

"మామ్మా!"

ఆమె త్రుళ్ళిపడింది."

"మామ్మా.... ఆ మల్లెపొద యెలా పడిపోయింది ?"

ఒకసారి యెగాదిగా చూసి

"పడిపోయింది!"

"ఎవరైనా తీసేసారా ?"

"ఇరుగు పొరుగూ పోట్లాడుకున్నారు."

"పూలకోసం పోట్లాడి పువ్వులిచ్చిన పొదనే కాల్చేస్తారా ?"

"ఒక యింటివారు వేసారు మొక్క. పొదయ్యింది. రెండో యింటి కిటికీవేపు వెళ్ళింది. మా యింటి వేపు వచ్చిన రెమ్మల్లో పూలహక్కు మాదీ అన్నారు. అనుభవించ బోయారు."

"ఈ చిన్న విషయానికే పోట్లాడుకున్నారా ? పూలంతా ఒక్క యింటి వాళ్ళేం చేసుకుంటారు?"

ఆ ముసలమ్మ ముఖంలో ఒక వెర్రి నవ్వు తాండవించింది.

"ఇది పూలజట్టే కాదు బాబూ దాని వెనకయెంతో కాపేళాలున్నయ్."

"ఇరుగు పొరుగు వాళ్ళకెందుకు పడేది కాదు ?"

"ఆ మల్లెమొక్క పాతినఅమ్మాయి—అన్నదగ్గరకు వచ్చినవల్లె వాతావరణం నిండి వచ్చింది. ఇంకా పెళ్ళికాలేదు కుందనపు బొమ్మలావుండేది. ఆ పిల్లకి సిగ్గే సింగారం చిలకలావుండేది. పొరుగింటి అబ్బాయి ప్రేమించాడు. వాళ్ళిద్దరికీ యిష్టమే కానీ ఆ అబ్బాయి తల్లే మా చెడ్డ గడుసుది. కాస్త పెద్ద వుద్యోగంలో వున్నాడని కొడుకు పెళ్ళితో లక్షలు గడించుకుందామని ఆశ! వీళ్ళకో పూట గడిస్తే పూటగడవదు. ఆ మల్లెపొద చాటునించి అర్ధరాత్రప్పుడు ప్రేమికులు ఉత్తరాలు అందించుకునేవారు కిటికీంమంచి! నిన్నరాత్రి ఆ తల్లి పట్టేసుకుంది. ఆ కోపులాటలో ఆ పొద క్రిందపడి అంతదూరం దొర్లి దొర్లి రోడ్డుమీదకు వెళ్ళిపోయింది. రాత్రి కాబట్టి క్రింద యెవరూలేరు. ఈ గళ్ళి గళ్ళి అంతా ఈ గొడవ రాత్రి ప్రాకిపోయింది. అంతలో ఆ మహాతల్లి నోరు తక్కువదా ? మైలుదూరం వినిపిస్తుంది.... పాపం...."

అక్కడితో ఆపేసింది. రామావతారంకు మాటరాలేదు. ఏదో అడుగుదామన్నా అడగలేకపోయాడు.

"సరే! మల్లెపొద యెలా పడిపోయిందో విన్నావా ?"

రామావతారం రెండు అడుగులువేసి మళ్ళీ వెనకకుతిరిగి "ఆ అబ్బాయిచదువుకున్నాడేమో ? ముందుకు రాకూడదా?"

"వస్తాడు. కానీ ఆ పిల్ల అంతా మాట మణిగాక రాత్రే కిటికీమంచి గెంతి-బలవంతాన చచ్చిపోయింది."

"హాఁ" అంటూ రామావతారం అక్కడేకూలబడిపోయాడు. ★